

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 347 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 27-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

- ప్రధాని మోదీని కోరిన సీఎం రేవంత్ రెడ్డి - పార్కులో తెలంగాణ బిల్లుపై మన్మోహన్ చేసిన సంతకం నిక్షిప్తం - వ్యవస్థలను పటిష్ఠం చేసిన మన్మోహన్ - మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ ప్రశంసలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్ర బిల్లుపై సంతకం చేసి తమ గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోదీనిసీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ దేశం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే భరతమాత ముద్దు బిడ్డకు భారతరత్న ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరమో అర్థం కావడం లేదన్నారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో జంక్షన్ వద్ద 2.9 ఎకరాల్లో మన్మోహన్ సింగ్ స్మారక పార్కును ఏర్పాటుచేశారు. శనివారం మన్మోహన్ జయంతి సందర్భంగా పార్కును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన మన్మోహన్ విగ్రహాన్ని మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌తో కలిసి సీఎం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా, సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి చట్టాలు, శాసనాలు, రాజ్యాంగ సవరణలు చేసిన మన్మోహన్ సింగ్‌కు అద్భుతమైన గుర్తింపు ఉండాలి. ఆయన జ్ఞాపకార్థం ఢిల్లీలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మన్మోహన్‌ను గౌరవించడం అంటే మన జాతిని మనమే గౌరవించుకున్నట్టు. మనలో ఉన్న ఒక గొప్ప మేధావిని భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా అందించే బాధ్యత ప్రభుత్వాలకు ఉండాలి. ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు విజ్ఞత ఉండాలి. జెండాల గురించో.. పార్టీల గురించో ఆలోచించడం సమంజసం కాదు. మన్మోహన్ లెగసీని కొనసాగించాలి. ఆయన చేసిన రీసెర్చ్ ఎనాలసిస్, మేధస్సును భవిష్యత్ తరాలకు అందించడానికి ఢిల్లీలో అద్భుతమైన విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి" అని సూచించారు.

ఈ అంశాన్ని లోక్‌సభ, రాజ్యసభలో ప్రస్తావించే విధంగా ఖర్గే, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. దేశమే గర్వించదగిన జాతి రత్నాన్ని రాజకీయ కారణాలతో గుర్తించకపోవడం విషాదకరమని తప్పుబట్టారు. ఆర్థికంగా పూర్తిగా చితికిపోయిన దశ నుంచి ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నాయకత్వంలో మన్మోహన్ సింగ్ తన అనుభవాలను రంగరించి ఆర్థిక సరళీకృత విధానాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. "యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ రాజకీయ ఎత్తుగడలు సమకూరిస్తే.. మన్మోహన్ గొప్ప పరిపాలనదక్షుడిగా రాణించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు

## ధాతునగర్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవం



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్): హైదరాబాద్ ధాతునగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని వివరిస్తూ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మహిమ, ఆధ్యాత్మికత, భక్తి మార్గం, ధర్మాచరణ ప్రాధాన్యతపై భక్తులకు విశేషమైన ప్రవచనాలు అందించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రవచనాలను వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. అనంతరం భక్తులకు సంపూర్ణ అన్నప్రసాదం అందించారు. కార్యక్రమం భక్తుల హరిదాస నామస్మరణలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా కొనసాగింది.



# 'అవర్ సేక్రేడ్ స్పేస్' వేదికగా 10 రోజుల పాటు 'పూంపుహార్' మెగా హస్తకళల ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్): 'పూంపుహార్' అనే బ్రాండ్ పేరుతో ప్రసిద్ధి చెందిన తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా కళాకారులు రూపొందించిన కళాఖండాలను కళాభిమానులకు చేరువ చేస్తోంది. తద్వారా వారి ఉత్పత్తులను ప్రోత్సహించి, విక్రయించడం ద్వారా కళాకారుల జీవనోపాధిని మెరుగుపరచడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ (పూంపుహార్) తెలంగాణలోని సికింద్రాబాద్, ఈస్ట్ మారేడ్‌పల్లి (సర్దార్ పటేల్ రోడ్, ఆర్కిడ్స్ ఫ్లవర్ పక్కన, హిమాలయ బుక్ వరల్డ్ ముందు) వద్ద ఉన్న 'అవర్ సేక్రేడ్ స్పేస్' వేదికగా 10 రోజుల పాటు (ఆదివారంతో సహా) "మెగా హస్తకళల ప్రదర్శన"ను నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శనను శనివారం ఉదయం 'అవర్ సేక్రేడ్ స్పేస్' వ్యవస్థాపకురాలు నయన తార, తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో తమ ప్రత్యేకమైన సాంప్రదాయ హస్తకళలు, చేనేత ఉత్పత్తులను ప్రదర్శించడానికి, విక్రయించడానికి తమిళనాడులోని వివిధ జిల్లాల నుండి 30 మంది కళాకారులు ఆహ్వానించబడ్డారు. కళాకారులు తమ ఉత్పత్తులను కళాభిమానులకు నేరుగా అందుబాటు ధరలకు విక్రయిస్తారు. ఈ ప్రదర్శన వారి ఆదాయాన్ని పెంచుతుందని మరియు వారి జీవనోపాధికి తోడ్పడుతుందని ఆశించబడుతోంది. ఈ ప్రదర్శనలో కంచు విగ్రహాలు, ఇత్తడి సాంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు కళా ఫలకాలు, పేపియర్-మాషే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాకృతులు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, బెత్తపు ఫర్నిచర్, అరటి పీచు ఉత్పత్తులు, జనపనార ఉత్పత్తులు, తాటాకు ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, అగరబత్తీలు మరియు సుగంధ ద్రవ్యాలు, చేతితో నేసిన వస్త్రాలు, చేనేత వస్త్రాలు, ఇంకా అనేక ఇతర హస్తకళా ఉత్పత్తుల వంటి తమిళనాడు సాంప్రదాయ హస్తకళలను ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం. ఇది 26.09.2026 నుండి 04.10.2026 వరకు ప్రతిరోజూ (ఆదివారాలతో సహా) ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది.






వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో
కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై
అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని

అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.
9948222240

# ఐక్యత చాటిన తెలంగాణ.. ప్రశాంతంగా గణేష్ నిమజ్జనాలు: డిజిపి సి. వి. ఆనంద్

## - రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా గణనాథుల నిమజ్జనాలు.. రేపటికి పూర్తయ్యేలా చర్యలు - రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదు - శాంతియుతంగా సాగిన గణేష్ ఉత్సవాలు - భక్తిశ్రద్ధల మధ్య గణనాథులకు వీడ్కోలు.. అప్రమత్తంగా పోలీసులు - ప్రజలు సహకరించాలి.. ఆలస్యం చేయకుండా విగ్రహాలను తరలించాలి: డీజీపీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగుతున్నాయని డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నిమజ్జన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇప్పటివరకు జరిగిన నిమజ్జనాల వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని చెప్పారు. గతేడాది 1.15 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని, ఈసారి సంఖ్య పెరిగిందన్నారు.

ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు డీజీపీ తెలిపారు. అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, వ్యక్తిగత ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను కలిపితే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.5 నుంచి 4 లక్షల వరకు ఉండే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 88 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని డీజీపీ తెలిపారు. ఇంకా మిగతా విగ్రహాలు శనివారం ఉదయానికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.

### మతపరమైన అంశాలను గౌరవిస్తూ..

శుక్రవారం కావడంతో మతపరమైన అంశాలను గౌరవిస్తూ నగరంలో శోభాయాత్రలు మధ్యాహ్నం కొంత ఆలస్యంగా ప్రారంభమయ్యాయని డీజీపీ వివరించారు. దీంతో నిమజ్జనాలు కొంత ఆలస్యంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తున్నందున సమయం పడుతోందన్నారు.

### 25 వేల మంది పైగా పోలీసులతో బందోబస్తు

హైదరాబాద్‌లో నిమజ్జనాల కోసం గత పది రోజులుగా సుమారు 25 వేల మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ సీపీ, జీహెచ్‌ఎంసీ కమిషనర్, కలెక్టర్ తదితరులతో ఏరియల్ సర్వే ద్వారా కూడా పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు.

రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాల పరిధి విస్తరించడంతో నిమజ్జన విగ్రహాల తరలింపునకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తూ నిమజ్జన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

### అదనపు బలగాల మోహరింపు

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా టీజీఎస్‌పీ, ఆర్‌ఏఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఆక్టోపస్ బలగాలను మోహరించినట్లు డీజీపీ తెలిపారు. డీజీపీ రిజర్వ్ నుంచి ఐదు కంపెనీలను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో భారీగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రాల ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. క్రేన్లు, ఇతర అత్యవసర సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

### 13 మంది మృతి.. 26 మందికి గాయాలు

గణేష్ ఉత్సవాల సందర్భంగా గత పది రోజుల్లో 13 మంది మృతి చెందడం బాధాకరమని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు. నిమజ్జన విధులకు హైదరాబాద్ వచ్చిన కొత్తగూడెం ఎస్సై వెంకన్న మృతి బాధాకరమన్నారు. సైబరాబాద్ పరిధిలోని పటాన్‌చెరులో ఆరుగురు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఖైరతాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఒకరు మృతి చెందగా, నిర్మల్‌లో గుండెపోటుతో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. డీజే శబ్దాల కారణంగా కూడా కొందరు మృతి చెందినట్లు పేర్కొన్నారు. మొత్తం 26 మంది ప్రమాదాల్లో గాయపడగా, మల్కాజిగిరిలో 17 మంది గాయపడినట్లు డీజీపీ తెలిపారు. ప్రజలు శబ్ద కాలుష్యాన్ని తగ్గించి, నిబంధనలు పాటించాలని సూచించారు.

### శనివారం ఉదయానికల్లా పూర్తి ....

హైదరాబాద్‌లో మిగిలిన విగ్రహాల నిమజ్జన ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలలోపు నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ నిమజ్జనాలు దాదాపు పూర్తయ్యాయని, నల్గొండ, నిర్మల్ తదితర ప్రాంతాల్లో కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణను పోలీసులు ఆరు దశలుగా విభజించుకున్నారని డీజీపీ తెలిపారు. అందులో చివరి దశగా ప్రతి ఒక్కరూ నిమజ్జనం పూర్తిచేసుకుని సురక్షితంగా ఇంటికి చేరేవరకు పోలీసుల విధులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

### తెలంగాణ సమైక్యతకు, సోదర భావానికి నిదర్శనం

తెలంగాణ అంటే అన్ని మతాల ప్రజలు సమైక్యంగా, సోదరభావంతో జీవించే ప్రాంతమని డీజీపీ అన్నారు. గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడం ప్రజల ఐక్యతకు నిదర్శనమన్నారు. భైంసాలో ముస్లిం సోదరులు 'హిందూ--ముస్లిం భాయ్‌భాయ్' అంటూ గణేష్ ఉత్సవాల్లో పాల్గొనడం దీనికి నిదర్శనంగా అభివర్ణించారు.

### పోలీసులకు సహకరించండి

నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను ఆలస్యం చేయకుండా, పోలీసుల సూచనలకు అనుగుణంగా త్వరగా తరలించాలని డీజీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

# అమరవాదిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

## - ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనలు మానుకోవాలి - కొదుమూరి జగన్నాథం గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**ఖమ్మం, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణపై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు అమరవాది . ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన అనంతరం సభ్యత్వాలను పెంచడం, లీగల్‌గా ఎదురైన ఇబ్బందులను పరిష్కరించడం, సంఘాన్ని పటిష్టం చేయడం వంటి అనేక అంశాల్లో అమరవాది లక్ష్మీ నారాయణ కృషి చేశారని తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వ సహకారంతో 5 ఎకరాల స్థలం సాధించడంలో కూడా విజయం సాధించారని పేర్కొన్నారు. సమాజ కార్యక్రమాల కోసం అమరవాది తన సొంత ఖర్చులతో, సొంత నిధులతో తిరుగుతున్నారని, ఎలాంటి అపచర్యలకు పాల్పడలేదని, నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు.

దొంగ లేదా డూప్లికేట్ సభ్యత్వాల పేరుతో నిరాధార ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్య సమాజంలో అపోహలు సృష్టించడం సరికాదని జగన్నాథం గుప్తా అన్నారు. ఆర్యవైశ్య ఆత్మీయ భవనం, తిరుమలలో తెలంగాణ భవనం, చింతల్‌బస్తీలోని భవనం రినోవేషన్ వంటి సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల సహకారాన్ని పదవులతో ముడిపెట్టడం తగదన్నారు. పదవులను ఎవరూ డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, సభ్యత్వాల సేకరణపై కూడా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దని సూచించారు. ముఖ్యంగా, అమరవాది కార్యవర్గంలో గతంలో పనిచేసిన వారు ఇన్ని సంవత్సరాల పాటు ఎందుకు మౌనంగా ఉండి ఇప్పుడు మాత్రమే ఈ ఆరోపణలు చేస్తున్నారో సమాజానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

చింతల్‌బస్తీలోని భవనాన్ని తెలంగాణకు కేటాయించాలనే అంశంపై అమరవాది లక్ష్మీ నారాయణ పోరాటం చేశారని, ఉప్పల్ భగాయత్‌లో స్థలం కేటాయింపునకు సంబంధించి అప్పటి ప్రభుత్వ హయాంలో జీవో జారీ అయిందని తెలిపారు. సమాజ అభివృద్ధికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు ముందుకు సాగుతున్న సమయంలో రాజకీయ విమర్శలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడం వల్ల సమాజానికే నష్టం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రక్రియకు అనుగుణంగా ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడినప్పుడు ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి లేదా ఇతర ప్రముఖులు హాజరైన సమాజ కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో విమర్శించడం కంటే, వాటి ద్వారా ఆర్యవైశ్య సమాజానికి కలిగే ప్రయోజనాలను చూడాలని సూచించారు.

ఆర్యవైశ్యులు ఎవరు ఏం చెప్పినా నమ్మే పరిస్థితిలో లేరని, ప్రతి విషయాన్ని ఆలోచించి, పరిశీలించి నిర్ణయం తీసుకునే సమాజం ఆర్యవైశ్య సమాజమని కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని చెప్పడం సబబు కాదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సభ్యత్వాల విస్తరణ, న్యాయపరమైన సమస్యల పరిష్కారం, సంఘ పటిష్టతతో పాటు భవిష్యత్ నిర్మాణాలకు పునాది వేసే కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. తిరిగి అధికారంలోకి రావాలనుకునే వారు ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్యుల మనసులు గెలుచుకోవాలని సూచించారు. ఎన్నికలు మళ్లీ వస్తాయని, అప్పుడు తమ పనితీరును ప్రజల ముందు ఉంచి మద్దతు కోరవచ్చని, ఎవరిని ఎన్నుకోవాలో ఆర్యవైశ్య సమాజమే నిర్ణయిస్తుందని అన్నారు.

# స్ఫూర్తి సంకేత్ తెలుగు-హిందీ పక్ష పత్రిక ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** సమాజా నికి సత్యమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సాహిత్యం, సంస్కృతి, విద్య, ఆధ్యాత్మికత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో స్ఫూర్తి సంకేత్ తెలుగు--హిందీ పక్ష పత్రిక సెప్టెంబర్ 25, 2026న ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని వనస్థలిపురం శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో పత్రిక సంస్థాపకులు, సంపాదకులు డా. గుండాల విజయ కుమార్, మాచేటి నరసింహ రాజు, విజయ మహావాది, యుగళ మహావాది, కె. స్వామి, జె. రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాపకులు డా. గుండాల విజయ కుమార్ మాట్లాడుతూ.. పత్రిక తొలి సంచికను భక్తి శ్రద్ధలతో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామివారికి సమర్పించి, స్వామివారి ఆశీస్సులతో పత్రిక ప్రయాణాన్ని ప్రారంభించామని, తెలుగు ప్రాంతాల్లో తెలుగు– హిందీ రెండు భాషలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ వెలువడుతున్న ద్విభాషా పక్ష పత్రికగా స్ఫూర్తి సంకేత్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి వెలువడే ఈ పత్రికలో జాతీయ, రాష్ట్ర, స్థానిక వార్తలతో పాటు విద్య, సాహిత్యం, కళలు, సంస్కృతి, ఆధ్యాత్మికం, క్రీడలు, ఆరోగ్యం, మహిళా--యువజన అంశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని స్థానిక అంశాలు, గ్రామీణ ప్రాంతాల విశేషాలు, ప్రతిభావంతుల విజయాలు, సేవా కార్యక్రమాలు, సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తుల గురించి ప్రత్యేక కథనాలు ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. సత్యం– సమాజం– స్ఫూర్తి అనే భావనతో ప్రజలకు ఉపయోగపడే బాధ్యతాయుతమైన పత్రికగా స్ఫూర్తి సంకేత్ ను ముందుకు తీసుకెళ్లడమే తమ సంకల్పమని డా. గుండాల విజయ కుమార్ తెలిపారు. పత్రిక ప్రారంభానికి సహకరించిన పాత్రికేయులు, రచయితలు, కవులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, శ్రేయోభిలాషులు, ప్రకటనదారులు మరియు పాఠకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
















హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్): హైదరాబాదులో రెండవ రోజు ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం ఊపిరి పీల్చుకున్న పోలీసులు సంతోషంతో చిందులు ఈ సందర్భముగా ప్రతి డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపిన నగర పోలీస్ కమిషనర్ వి సి సజ్జనర్. - శ్రీధర్ ఫోటోగ్రాఫర్

# మేడిపల్లి సాయి హిల్స్ కాలనీలో ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు



**మేడ్చల్,మేడిపల్లి / సెప్టెంబర్ 26 / వన్ నేషన్:** మేడిపల్లి సాయి హిల్స్ కాలనీలో పదకొండ రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న శ్రీ గణనాథుని నిమజ్జన వేడుకలు అంబరాన్ని తాకాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ, కలశం వేలంపాటలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. స్వామివారి పవిత్ర లడ్డూను 95,000 రూపాయలకు వెంకట్ రెడ్డి మరియు వసంత దక్కించుకోగా, పవిత్ర కలశాన్ని 68,000 రూపాయలకు మూల మణిదీప్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వేలంపాటలో లడ్డూ మరియు కలశాలను గెలుచుకున్న విజేతలకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విజేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, గణేశుని ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన శ్రీ గణపతి నిమజ్జన యాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నృత్యాలతో కోలాహలంగా స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# జవహర్‌నగర్‌లో దశాబ్దాల నివాసాలకు పూర్తి హక్కులు కల్పించాలి

## - కలెక్టర్‌ను కోరిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా /సెప్టెంబర్ 26/వన్ నేషన్ :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జవహర్‌నగర్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివాస ముంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను రెగ్యులరైజ్ చేసి, వారికి పూర్తి హక్కులు కల్పించాల ని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు, మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా జవహర్‌నగర్ ప్రాంతం లో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూములు, ఇళ్ల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించు కుని అక్కడే నివాసముంటున్న ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని, వారి సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపాలని వజ్రేష్ యాద వ్ కలెక్టర్‌ను అభ్యర్థించారు. వినతిపత్రంపై కలెక్టర్ సాను కూలంగా స్పందిస్తూ, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. “ఏళ్ల తర బ డి జవహర్‌నగర్‌లో నివాస ముంటున్న ప్రజలకు ఇళ్లపై పూర్తి హక్కులు కల్పించేం దుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరి ష్కారం కోసం కృషి చేస్తాం. ప్రజల న్యాయమైన హక్కు ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పు డూ అండగా ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బల్లి శ్రీనివాస్, బింగి సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, మాట్ల వినయ్ కుమార్, యాదగిరి యాదవ్, ఎర్రగుంట్ల వెంకటే ష్, వీర్ల బుజ్జి, నాయకం భాస్కర్, నర్ర మహేష్, బబ్లూ ముదిరాజ్, గజ్వేల్ శంకర్, మాధవరెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు




**బడంగ్పేట్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ, అలాగే దేశ ఆర్థిక సంస్కరణల శిల్పి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను నాదర్గుల్ గ్రామ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి బడంగ్పేట్ 61వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానికులు, ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ 61వ డివిజన్ ప్రెసిడెంట్ బంగారి అశోక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, మాజీ వార్డు మెంబర్ శ్రీధర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగారి అయిలయ్య, శంకర్, దండు వెంకటేష్, మర్రి శశాంక్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, మర్రి తిరుపతి రెడ్డి, గట్టు బాలకృష్ణ, బండి కుమార్ యాదవ్, బాలరాజ్ గౌడ్, బంగారి శేఖర్, విజయ్, గడ్డం మాధవరెడ్డి, యాతం కుమార్ యాదవ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, ఎం. నాగరాజు, బంగారి మురళి, లక్ష్మి శెట్టి మనోహర్, బంగారి భాను, జనార్ధన్, శివ, కే. నాగరాజు, బంగారి స్వామి, సంతోష్, నారాయణ రెడ్డి, రజక సంఘం నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కార్యసిద్ధి విఘ్నే శ్వర యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు

## - రూ.31 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న బండ బీరప్ప కుటుంబం



**మేడ్చల్ - మేడిపల్లి / సెప్టెంబర్ 26 / వన్ నేషన్:** బోడుప్పల్ సర్కిల్ పరిధి లోని దేవేందర్ నగర్ కాలనీ లో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు గణ నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుక ల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ ఏడాది గణేష్ లడ్డూను రూ.31,000 ధర వెచ్చించి బండ బీరప్ప కుటుంబ సభ్యులు దక్కించుకున్నా రు.అనంతరం గణనాథుడి ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తుల కోలాహలం మధ్య నిమర్జన శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని గణపతి నామస్మరణతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ సాగిన శోభాయాత్ర స్థానికంగా పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ ఉత్సవాల ను విజయవంతం చేయడం లో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ సభ్యులు మరియు కాలనీ ప్రజల సహకారం ఎంతో కీలకమని నిర్వాహ కులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మరాటి మల్లేష్, మరాటి మత్స్యగిరి, దయ్యాల అలివేలు; యూత్ సభ్యులు జోగు నరేష్, మైల మల్లేష్, హనుమంతుల రాజు, బండ మహేందర్, తుప్పతి నరేష్, దయ్యాల సాయి, బండ రవీందర్, జోగు రమేష్, మరాటి చంద్ర ప్రసాద్, మరాటి యశ్వంత్, జెట్ట శివ, మరాటి సాయి తేజ తదితరులతో పాటు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (వన్ నేషన్):** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చింతలకుంటలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విట్టల్ రెడ్డి , జిట్టా రాజశేఖర్ రెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (వన్ నేషన్):** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చింతకుంట వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆమె త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్ నగర్ మరియు హై కోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధు సుధన్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ కి ఘన నివాళులు అర్పించారు.

# విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్‌కు 50 హ్యుందాయ్ PRIME SD ఫ్లీట్

## వాహనాలను అందించిన భారత్ హ్యుందాయ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** భారత్ హ్యుందాయ్, గౌలిదొడ్డి, హైదరాబాద్, విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 50 హ్యుందాయ్ PRIME SD ఫ్లీట్ వాహనాలను అందించి, తమ వ్యాపార భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ప్రస్తుతం అనేక మల్టీనేషనల్ మరియు టెక్నాలజీ కంపెనీలు తమ ఉద్యోగుల రవాణా కోసం సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన మరియు పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన రవాణా పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ మారుతున్న అవసరాలకు అనుగుణంగా, విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, తమ ఉద్యోగుల రవాణా అవసరాల కోసం భారత్ హ్యుందాయ్ ద్వారా హ్యుందాయ్ PRIME SD ఫ్లీట్ వాహనాలను ఎంపిక చేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అతిథులు, యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు, ఫైనాన్షియర్లు, కస్టమర్లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జహంగీర్ హాది గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సౌత్ రీజినల్ 2 మేనేజర్ శ్రీ అమిత్ కుమార్ సింగ్ గారు మరియు సౌత్ రీజినల్ 2 సర్వీస్ హెడ్ మనోజ్ బాతం గారు, గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భారత్ హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కేసా శ్రీకాంత్ గారు, జజూా శ్రీ షాయన్ కృష్ణ గారు మరియు జనరల్ మేనేజర్ శ్రీ ఎం. శ్రీకాంత్ గారు, అలాగే భారత్ హ్యుందాయ్ ఉద్యోగులు, ఫైనాన్షియర్లు, కస్టమర్లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.

50 హ్యుందాయ్ PRIME SD ఫ్లీట్ వాహనాల డెలివరీ, విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హ్యుందాయ్ మరియు భారత్ హ్యుందాయ్‌పై ఉంచిన నమ్మకానికి ప్రతీకగా నిలిచింది. ఈ ముఖ్యమైన మైలురాయిని ఘనంగా జరుపుకుంటూ, విక్టరీ లగ్జరీ లిమోసిన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు భారత్ హ్యుందాయ్ మధ్య బలమైన, దీర్ఘకాలిక వ్యాపార సంబంధాన్ని మరింతగా కొనసాగించేందుకు కట్టుబడి ఉంటామని యాజమాన్యం తెలిపింది. భారత్ హ్యుందాయ్ - గౌలిదొడ్డి : Sy. No. 58/1, Plot No. 3, 4, 5 & 6, గౌలిదొడ్డి, గోపనపల్లి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్ -- 500032. Website: bharathyundai.com & Contact: 7997784784

# సమాజ నిర్మాణానికి, విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో టీచర్స్ కృషి

## - రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం ఐ గుల్నాని,కార్యదర్శి మల్లెల శ్రీనివాస్ రెడ్డి - ఉపాధ్యాయ సేవలకు ఘన సత్కారం - టీఆర్ఎస్ఎంఎ రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు -- 2026 వైభవంగా



**సరూర్‌నగర్, సెప్టెంబర్ 26 (వన్‌నేషన్):** సమాజ నిర్మాణానికి, విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో టీచర్స్ కృషి కీలకమని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంఐ గుల్నాని, కార్యదర్శి మల్లెల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సరూర్‌నగర్, కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవ్‌రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం (టీఆర్ఎస్ఎంఎ) రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు-- 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపుగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం ఐ గుల్నాని. మాట్లాడుతూ, జిల్లాలోని 200 స్కూల్స్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ పోటీ నిర్వహించి 400 ల మంది బెస్ట్ టీచర్స్ కు అవార్డుల ప్రదానం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడంలో, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు, విద్యావేత్తలు, పాఠశాలల యాజమాన్యాలు, టీఆర్ఎస్ఎంఎ సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె వినయ్ కుమార్, అడ్వైసర్ కె. చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు శిరీష, అనంత లక్ష్మి, మూర్తి, రాఘవేందర్ రెడ్డి, జోసెఫ్, బి.వి. ఎన్. స్వామి, నాగేంద్ర బాబు, కె. హర్షిత తదితరులు పాల్గొన్నారు

# గణేష్ చవితి నవరాత్రుల్లో భాగంగా వివిధ మండపాల గణపతులను దర్శించుకున్న చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి; సెప్టెంబర్, 26 (వన్ నేషన్):** గణేష్ చవితి నవరాత్రుల్లో భాగంగా చైతన్యపురి డివిజన్ లోని హనుమాన్ నగర్, శివక్రాంతి నగర్, దిల్సుఖ్ నగర్, దుర్గానగర్,వికాస్ నగర్, ఫణిగిరి కాలనీ, గణేష్ పురి కాలనీ మరియు శాలివాహన్ నగర్,ఆర్కేపురంలో వెలసిన గణేష్ మహారాజులను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో నాతోపాటు సాయి ప్రశాంత్, నరేష్, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ,** RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**